# ఎర్రమరక

మాధవీసత్య



సమయం ఐదు గంటలు, ఓ సాయంతం వేళ

వచ్చేపోయే సైకిళ్ల రిక్షాలు కార్ల అబ్బా' అతి కష్టంగా వాట్నుంచి తప్పుకొంటూ హోటల్ ముందుకొచ్చి నిలబడ్డాను ఒకసారి జేబులో డబ్బులు చేత్తో తడుముకొని విలాసంగా కాఫీ సెక్షనులోకి దారి తీశా !

పిచ్చిపిచ్చి హౌస్‌ఫుల్ ! ఛ- ఛ ఎక్కడ చూసినా రష్షే. ఇంతమంది ఇలా పుస్తు కొంటున్నారో?... నా మనసులోని ప్రశ్నకు జవాబుగ బయట కిళ్లీషాపులో వ్రేలాడేసిన 'కామసూత్రము' అన్న బుక్ గాలికి ఒయ్యారంగా ఊగటంతో గతుక్కుమని తల తిప్పేసుకొన్నాను. ఇంతలో ఓ మూలగా ఓ సీట్ ఖాళీ అవటంతో గభాల్న వెళ్లి ఆక్రమించుకొన్నాను.

ఓ ఐదు నిమిషాలు గడిచాయి. సర్వర్ జాడలేదు. ఓర్పు నశించి పోతూంది. ప్రొప్రయిటర్‌కి చెబుదామని విసుర్రుగా లేవబోయాను.

"ఏం కావాలి సార్..." సర్వర్ ప్రత్యక్షం.

కోపం కరిగి, ఆ స్థానంలో ఆకలి అరిచింది.

"ప్లేట్ ఇడ్లీ !" నా ఆర్డర్.

సర్వర్ వెళ్లిపోయాడు.

ఇప్పటికొచ్చాడో ఇంకెప్పుడో... నిర్విరామంగా దేవుడిచ్చే వరాలకోసం కూర్చునే మునిలా అలాగే కూర్చుండి పోయాను.

ఎప్పుడూ మాసే హోటలయినా ఏదో నవ్యత కల్పించకపోతుందా అన్న ఆశ ఒకటి పెట్టుకొని విసుగు మర్చిపోవడం కోసం చుట్టూ చూస్తున్నా అప్రయత్నంగా నా చూపు క్రిందికి దిగింది. ముందు కూర్చున్న

లేదు నేను. (అసలు రుచి అంటూ వుంటేగా తెలియడానికి) మనసంతా నోటుమీదే! క్రొత్త క్రొత్త కోరికలు పుట్టుకొస్తున్నాయి.

"ఎవరిదా నోటు నాదయిందాయనేనా?" నాలో సందేహం తొంగరగా ఖాళీ అవటం మరిపించింది

ముందు వరుస లేచిపోవటంతో త్వరగా

ప్రొప్రయిటర్ వేగంగా ఉన్నచోటనుంచి లేచాడు.

"ఏరా !... రాస్కెల్ అబద్ధం చెప్తావా!... బిల్లు ఏం చేశావ్ ?" అతని చొక్కా పట్టుకున్నాడు ప్రొప్రయిటర్.

"నేనేమీ తిన్లేదండీ బాబా !!"... అతని అరిచాడు.

"వదలండి పోదాం !" గర్జనపర్వతని వంక చూస్తూ అన్నాను.

నావంక ఆశ్చర్యంగా, చింతగా, ఆరాధనగా చూస్తూ అతను లేచి నిలబడ్డాడు.

"మీకు ఇతను తెల్సా ?" ప్రొప్రయిటర్ నెమ్మదిగా అడిగాడు.

'మీకెంత తెల్సో నాకూ అంతే !!" అంటూ అతనితో పాటు బయటకు అడుగు వేశాను.

హోటల్ బయట.

"నిజంగా హోటల్లో తిన్నారా ?" మొదట నేనే మాట్లాడించా.

అతను ఓ క్షణం సేపు నోరు మెదపలేదు.

"ఫర్వేదు చెప్పండి !" రెట్టించబోయాను.

"కూలోళ్ళో...అండీ! అండీ !! అంటూ వళ్ళు తెలీకుండా చేస్తున్నారు ... మీతో అబద్ధం చెప్పబుద్ధి కావడంలేదు హోటల్లో తిన్నది నిజమే !! నిట్టూరుస్తూ అన్నాడు.

నేను వింతగా చూశాను అతని వంక.

"ఈ రోజుల్లో హోటల్లో తిని డబ్బులు పోయాయంటే ఎవర్నమ్ముతారు చెప్పండి ? అందుకే అలా పాకు చెప్పాను. కాని పొర లేదు ' అన్నాడతను.

"డబ్బులు పోయాయా ? ఎంత ??" ఆత్రంగా అతని అడుగుతూ అన్నాను.

"ఇరవై రూపాయల కాగితం... వారం రోజుల కష్టార్జితం, దాని మీద ఎర్ర సిరా మరక కూడా నాకు బాగా గుర్తు ! హోటల్లోనే పారేసుకున్నా !!" బాధగా అన్నాడు

నా కాళ్ళు కంపించాయి. పెట్టుబడ్డ